**శక్తి మాసము** **15.05.2017**

# ఎదుర్కునే శక్తి

**1. స్వమానము –** నేను మహావీరుడిని... కల్పకల్పానికి విజయుడిని...

– నీవే మహావీరుడివి... మాయను కల్పకల్పమూ నీవే జయించావు... నువ్వు నిర్భయంగా మాయను ఎదురుకో... నీ విజయం తథ్యం... సఫలత నీ జన్మసిద్ధ అధికారము... నిన్ను గుర్తు చేసుకున్నంతనే (హనుమాన్ చాలీసా చదివి) భక్తుల భయం దూరమైపోతుంది, వారు నిర్భయులుగా అవుతున్నారు... మరి నీవు పరిస్థితులకు జంకవచ్చునా? అని బాబా గుర్తు చేస్తున్నారు..

**2. యోగాభ్యాసము –**

1. నేను మహావీరుడిని... కల్పకల్పానికి విజయుడిని... ఈ స్వమానాన్ని రోజంతటిలో 10 సార్లు లోతుగా అనుభవం మరియు అభ్యాసం చెయ్యండి.
2. మహావీరుడైన హనుమంతుడు ఎల్లప్పుడూ శ్రీరామునితోనే ఉండేవారు, అతని మనసులో ఒక్క రాముడినే నింపుకున్నాడు... సదా వారి స్మరణలోనే ఉండేవారు... సదా వారి ఆజ్ఞలను పాటిస్తూ ఉండేవారు, అలాగే మహావీరుడినైన నేను ఒక్క శివబాబాతో ఉంటూ, వారి స్మృతిలో, స్మరణలో నిమగ్నమైపోతాను...
3. నేను సర్వ శక్తులతో సంపన్నంగా ఉన్న మహాబలి హనుమంతుడిని... సర్వశక్తిమంతుడైన శివబాబా నా శిరస్సుపై ఛత్రఛాయగా ఉన్నారు... వారి సర్వశక్తుల కిరణాలు నాలో ఇముడుతున్నాయి... మాయను మరియు అన్ని పరిస్థితులను ఎదుర్కునే సమర్థత నాలో వస్తూ ఉంది... నాలో ప్రతి పరిస్థితిని ఎదుర్కునే శక్తి వస్తూ ఉంది...

**3. ధారణ – నిర్భయత**

– సదా మనసులో ఈ పాటను పాడుకుంటూ ఉండండి – 'ఈశ్వరుడు నా తోడుగా ఉండగా నాకిక భయమెందుకు'!

– స్వయంపై మరియు ఈశ్వరీయ శక్తిపై విశ్వాసం లేనివారు భయపడతారు. మీ విజయంపట్ల మీరు విశ్వాసం ఉంచండి. భయపడేవారు ఎప్పుడూ విజయులుగా అవ్వలేరు.

**4. స్వచింతన – మీతో మీరు ఈ విధంగా మాట్లాడుకోండి –**

అ. తుఫానులను చూసి గాభరా పడకు, తుఫాను నీకు తోఫా (బహుమతి) ఇవ్వడానికి వస్తుంది...

ఆ. ఓ ఆత్మ! ఏ పరిస్థితి కూడా మానసిక శ్రేష్ఠ స్థితి కన్నా పెద్దది కాదు.. ఎంతగా నువ్వు నీ చిత్తమును శాంతంగా ఉంచుకుంటావో అంతగా సమస్యలు శాంతిస్తాయి...

ఇ. గుర్తుంచుకో, ఎవరైతే మనసులో వినాశీ ప్రపంచ కామనలను ఎక్కువగా పెట్టుకుంటారో, వారు మాయను ఎదుర్కోలేరు. కనుక నువ్వు కామన ముక్తునిగా అవ్వు తద్వారా దృఢతాపూర్వకంగా మాయను ఎదుర్కోగలవు.

**5. స్వరాజ్యాధికారుల కొరకు –** ఓ స్వరాజ్యాధికారుల్లారా! మీరు కల్పకల్పానికి విజయులు. మీలోని ఎదుర్కునే శక్తిని ప్రయోగించి మాయను గెలిచి అందరి ముందు ఆదర్శంగా నిలవండి.